క్లుప్తంగా

తెరుచుకున్న మూత్రవిసర్జన గదుల తలుపులు



తాళం తీసిన మూత్రవిసర్జన గదులు

సాక్షి ఎఫెక్ట్..

దర్శి (కురిచేడు): స్థానిక ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో ప్రభుత్వం నిర్మించిన మూత్రవిసర్జన గదులకు ఎట్టకేలకు తాళం తీశారు. శనివారం సాక్షి దిన పత్రికలో మూత్రవిసర్జన గదులకు తాళం, బహిరంగ ప్రదేశంలో మూత్ర విసర్జన అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు మూత్రవి సర్జన గదులకు తాళం తీశారు. దీంతో తహ సీల్దార్ కార్యాలయం, సబ్‌ట్రెజరీ, పోలీసు స్టేషన్, సబ్‌జైలుకు వివిధ పనులపై వచ్చిన వారు మూత్ర విసర్జనకు ఇబ్బందులు తొలగి పోయాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కాకర్లను కలిసిన సర్పంచ్



కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న సర్పంచ్

దొనకొండ: వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్‌గా ఎన్నికైన కాకర్ల కృష్ణారెడ్డిని సంగాపురం సర్పం చ్ భీమినేని వెంకటేశ్వర్లు చౌదరి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా కృష్ణారెడ్డిని పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి బొకే అందజేశారు. నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉం డి వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేస్తానని కృష్ణారెడ్డి తెలిపారు. సర్పంచ్ వెంట రమ ణయ్య ఉన్నారు.

నేడు లక్ష్మీనృసింహస్వామి ఆలయ తిరునాళ్ల



ముస్తాబైన శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయం

కురిచేడు: స్థానిక లక్ష్మీ నృసింహస్వామి ఆలయం తిరునాళ్లకు సర్వం సిద్ధమైంది. శ్రీకో నవల్లభరాయస్వామి కొండపై, దేకనకొం డలోని కొండపై వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనృసింహ స్వామి తిరునాళ్ల ఆదివారం జరగనుంది. అం దుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. భక్తులు పెద్ద సం ఖ్యలో హాజరై స్వామి వారికి మొక్కులు తీర్చు కుంటారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, అన్నదానం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

తిరుమలనాథ స్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకారంలో తిరుమలనాథస్వామి

పెద్దారవీడు: మండల పరిధిలోని రాజంపల్లి సమీపంలో వెలసిన రాజ్యలక్ష్మి సమేత శ్రీ గొబ్రాలికొండ తిరు మలనాథ స్వామి ఆలయంలో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు భవానీప్ర సాద్ స్వామి, అమ్మ వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఆభరణాలు ధరించి పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారి ఎదుట ఉన్న శ్రీచక్రం వద్ద దంపతులు కుంకుమార్చన, పూజలు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు స్వామి, అమ్మవారిని దర్శించుకొని కాయకర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ



మాట్లాడుతున్న లక్ష్మానాయక్

దొనకొండ: స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ 1, 2 వసతి గృహాల్లో 10వ తరగతి విద్యార్థులకు శనివారం వీడ్కోలు సభ నిర్వ హించారు. ఈ నెల 17వ తేదీ నుంచి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు సంక్షే మాధికారి ఎం.మంత్రునాయక్ వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.లక్ష్మానాయక్ హాజరై విద్యార్థు లను ఉద్దేశించి మాట్లాడారు. పేదరికాన్ని ఎదురించి ఉన్నత విద్యావంతునిగా ఎదిగిన బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులందరూ ఉన్నత స్థితిలో నిలవాలన్నారు. తల్లిదండ్రుల ఆశ లను, ఆకాంక్షలను నెరవేర్చేలా పరీక్షల్లో మం చి మార్కులు సంపాదించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ఉపయో గించుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు.

మహిళలకు పెద్దపీట వేసిన జగనన్న

- మహిళలు దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలి



వై.పాలెం: మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



వైపాలెం: కేక్ కట్ చేస్తున్న మహిళా నాయకురాళ్లు

యర్రగొండపాలెం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధి నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఐదేళ్ల పాటు మహిళలకు పెద్దపీట వేశారని ఆ పార్టీ నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు పల్లె సరళ అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. మహిళలు సమాజంలో గౌరవంగా బతికేందుకు, ఆర్థికంగా నిలదొక్కు కునేందుకు ప్రభుత్వ పథకాలన్నీ మహిళల పేరు తోనే అమలు పరిచారని, మధ్య దళారులకు తావి వ్వకుండా నేరుగా తమ అకౌంట్‌లో డబ్బును జమయ్యే విధంగా చర్యలు తీసుకున్నారని పేర్కొ న్నారు. పేదింటి అక్కాచెల్లెళ్లకు సొంతింటి కల నెర వేర్చిన ఘనత జగనన్నకే దక్కుతోందని, దిశ యాప్‌తో ఆడబిడ్డలకు అన్నాలా అనుక్షణం భరోసా కల్పించారని, తన క్యాబినెట్‌లో, స్థానిక సంస్థల్లో మహిళలకు కీలకమైన పదువులు కేటాయించి మహిళా సాధికారత అంటే ఏమిటో గత పాలనలో చూడగలిగామని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే మహిళలు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని, ఎన్నికల ముందు వాగ్దానాలు చేసి వారు అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు మోసం చేశారని ఆమె విమర్శించారు. సూపర్ సిక్స్ పేరుతో దగా చేసిన కూటమి ప్రభుత్వానికి జరగబోయే ఎన్నికల్లో మహి ళల శక్తి ఏమిటో చవి చూపిస్తామని ఆమె హెచ్చరిం చారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు కార్యక్రమానికి హాజరైన మహిళలకు చీరలు పం పిణీ చేశారు. వారికి నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, వైస్ ఎంపీపీ ఎం.ఆదిశేషు, పార్టీ జిల్లా కార్యదర్శులు కె.ఓబులరెడ్డి, సింగా ప్రసాద్, మండల అధ్యక్షుడు ఏకుల ముసలారెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు కందూరి కాశీనాథ్, ఆదర్శ విద్యా సంస్థల అధినేత సూరె రమేష్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములునాయక్, సహాయ ఫౌండేషన్ చైర్మన్ ఎస్.వెంకటరెడ్డి, సర్పంచ్‌లు ఆర్. అరుణాబాయి, జయమ్మ ముసలారెడ్డి, పబ్బిశెట్టి మంజుల శ్రీనివాస్, పి.పద్మ, వి.పద్మ వీరయ్య, కె.వెంకటేశ్వరరెడ్డి, టి.సత్యనారాయణరెడ్డి, కోటి రెడ్డి, ఎంపీటీసీలు షహనాజ్, ఎనిబెర శారద, వివిధ విభాగాల నాయకులు సయ్యద్ జబీవుల్లా, వై.వెంక టేశ్వరరెడ్డి, ఒ.సుబ్బారెడ్డి, సూరె శ్రీనివాసులు, కె.స త్యనారాయణరెడ్డి, పి.శ్రీనివాస్, చేదూరి యశోధ పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: దేశంలోని మహిళలంతా విద్యావం తులై దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ వైద్య సంజీవ్ పిలుపు ఇచ్చారు. అంతర్జా తీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ అభివృ ద్ధిని సాధించాలన్నారు. కుటుంబ పోషణ విష యాల్లోనేగాక, అన్ని రంగాల్లోనూ మహిళలు దూసు కుపోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. నాటి నుంచి నేటి వరకు స్త్రీ, పురుషుల మధ్య ఉన్న వివక్ష తొలగి పోలేదని, దీన్ని అధిగమించి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి బాటలో పయనించాలన్నారు. స్వశక్తితో మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిం చారు. మహిళలు అన్ని అవకాశాలను సద్వి నియోగం చేసుకుని ధైర్యంగా ముందుకు వెళ్లిన ప్పుడే మహిళా దినోత్సవాలకు సార్థకత అవుతుంద న్నారు. డాక్టర్లు మెర్సీ, కళాసంధ్య, లావణ్య, ఆం జనేయులు, హెడ్ నర్స్ ఎలిజబెత్, ఆరోగ్యమిత్రలు మణికుమార్, శేఖర్, షేక్ మంజూర్ అహ్మద్ తదిత రులు పాల్గొని మహిళా డాక్టర్లను శాలువాతో ఘనం గా సన్మానించారు.

దర్శి (కురిచేడు): అంతర్జాతీయ మహిళా దినో త్సవం సందర్భంగా మండలంలోని రాజంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శని వారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మహిళా స్నేహ పూర్వక గ్రామంగా జిల్లాలో రాజంపల్లి ఎన్నికై న నేపథ్యంలో గ్రామ ప్రజలకు ప్రొజెక్టర్ ద్వారా గ్రామానికి సంబంధించిన వీడియోలు చూపించి అవగాహన కల్పించారు. మహిళలకు ఉత్సాహం కలి గించేందుకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహిం చారు. అన్ని రంగాల్లో ముందున్న మహిళలకు సర్పంచ్ వనం అన్నపూర్ణమ్మ చేతుల మీదుగా సన్మానం చేశారు. కార్యక్రమానికి జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి అమర్, ప్రోగ్రాం పరిశీలకులు దానయ్య, ఎంపీడీఓ కృష్ణమూర్తి, ఈఓఆర్డీ సుధాకర్, కార్యదర్శి దేవదానం, వార్డు మెంబర్లు దామా కృష్ణ, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా యానిమేటర్లు, ఎస్ హెచ్‌జీ మహిళలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దర్శి (కురిచేడు): అంతర్జాతీయ మహిళా దినో త్సవం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో శని వారం ఘనంగా నిర్వహించారు. పర్యవేక్షణాధికారి డాక్టర్ సుమన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి హాజర య్యారు. మహిళలను ఒకప్పుడు అబలగా చూసిన సమాజం.. నేడు సబలగా చూస్తోందని, మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నా రన్నారని కపురం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ప్రతి రంగంలో మహిళలు తమ సత్తా చాటుతున్నారని, అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని పర్యవేక్ష ణాధికారి డాక్టర్ సుమన్ అన్నారు. అనంతరం డాక్టర్ లక్ష్మీపూజిత, డాక్టర్ రఫీ ప్రసంగించారు. డాక్టర్ గీతాపద్మ, డాక్టర్ లక్ష్మీపూజిత, డాక్టర్ శ్రీ లక్ష్మిలు ముందుగా కేక్ కట్ చేసి అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని కపురం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ సుమన్ ఘనం గా సన్మానించారు.

ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో..

కురిచేడు: ఏపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీయూపీఎస్ ఉర్దూ పాఠశాల ఆవరణలో శనివారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. మండల శాఖ కౌన్సిలర్ వల్లెం స్వాతి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి దార్ల అశ్విని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 30 మంది ఉపా ధ్యాయినులను ఘనంగా సన్మానించారు. ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వడితే బాలా నాయక్, షేక్ ఖాజారహం తుల్లా, సీహెచ్ రామకృష్ణలు టీచర్లను ఘనగా సన్మా నించారు. వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేత లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పచ్చా పూర్ణచంద్రరావు, గోలి నాగేశ్వరరావు, షేక్ నసీమా, కె.మహితేజ, పి. నరేంద్ర, జి.రామసుబ్బారావు, పి.వెంకటేశ్వర్లు, ఆసుల వెంకటస్వామి, మహిళలు పాల్గొన్నారు.



దర్శి: మహిళా డాక్టర్లను సన్మానిస్తున్న కపురం, డాక్టర్ సుమన్



తాళ్లూరు: విద్యార్థినులకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు

తాళ్లూరు: పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తూ ముందు వరుసలో ఉండాలని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. ప్రపం చ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక వెలుగు కార్యాలయం వద్ద ఏపీఎం దేవరాజ్ అధ్యక్షతన శనివారం మహిళా దినోత్సవం నిర్వ హించారు. జెడ్పీటీసీ సభ్యుడు మారం వెంకారెడ్డి, ఎంఈఓ సుబ్బయ్య, మండల సమైక్య అధ్యక్షురాలు ఎం.సుజాత, సీసీలు మోహన్‌రావు, సురేంద్ర, అకౌంటెంట్ కుమారి, వీవోఏలు పాల్గొన్నారు.



దర్శి: సన్మానం అందుకున్న మహిళలు



పెద్దదోర్నాల: సామాజిక ఆరోగ్య కేంద్రంలో..



కురిచేడు: ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం అందుకున్న టీచర్లు

రమణారెడ్డికి వైఎస్సార్ సీపీ నేతల అభినందనలు



రమణారెడ్డికి అభినందనలు చెబుతున్న వైఎస్సార్ సీపీ నేతలు

పెద్దదోర్నాల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్‌గా రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికైన గం టా వెంకట రమణారెడ్డిని పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందనతో ముంచెత్తారు. ఈ సం దర్భంగా శనివారం ఆయన గృహానికి చేరుకున్న పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు వహాబ్ ఖాన్, వైఎస్సార్ సీపీ నాయకులు యక్కంటి మల్లారెడ్డి, వెన్నా పాండు రంగారెడ్డి, ఒంటేరు రమణయ్య, నలబోతుల వెంకటేశ్వర్లు, దొండేటి కృష్ణారెడ్డి, పల్లా మల్లికార్జున, జంకె సుబ్బారెడ్డి, విజయ్, మండ్లా వెంకటేశ్వర్లు ఉన్నారు. మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ తనకు రెండో సారి అవకాశం కల్పించిన యర్రగొండ పాలెం శాసనసభ్యుడు తాటిపర్తి చంద్రశేఖర్‌కు కృ తజ్ఞతలు తెలిపారు.

సమాజంలో స్త్రీ పాత్ర కీలకం



మాట్లాడుతున్న జడ్జి ఓంకార్

గిద్దలూరు రూరల్: సమాజంలో స్త్రీ పాత్ర ఎంతో కీలకమైనదని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.ఓంకార్ పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కోర్టు ఆవ రణలో శనివారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నా యన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరూ కనీస ధర్మంగా భావించాలన్నారు. ఎక్కడ స్త్రీ గౌరవింపబడుతుందో అక్కడ సకల శుభాలు సంతరించుకుంటాయన్నారు. మహిళ లతో అసభ్యకరంగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదన్నారు. స్త్రీలు శారీరకంగా బలహీనంగా ఉన్న ప్పటికీ వారి మేధా శక్తి ఎంతో గొప్పదన్నారు. అనంతరం నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్ర మంలో మొత్తం 133 కేసులు పరిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు శేషశయనారెడ్డి, ఆనందకుమార్, హిమశేఖర్‌రెడ్డి, బి.రాజ్‌కుమార్, ఎం.రంగారెడ్డి, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

- మార్కాపురం ఏడీజే శుభవాణి



మాట్లాడుతున్న ఏడీజే శుభవాణి

మార్కాపురం టౌన్: లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం చేకూరుతుందని, ప్రజలు ఉపయోగిం చుకోవాలని జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి శుభవాణి పేర్కొన్నారు. శనివారం స్థానిక కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడారు. మొత్తం 734 కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరిం చినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. ఇందుకోసం 3 బెంచ్‌లను ఏర్పాటు చేశారు. జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి ఎం శుభవాణి, సీనియర్ సివిల్‌జడ్జి బి దేవేందర్‌రెడ్డి, జూనియర్ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి జె.కిశోర్‌కుమార్ ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా వ్యవహరిం చారు. న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు బి.కా శయ్య, షేక్ బేగం, కరీమున్నీసా, వెలుగొండయ్య, అశోక్‌నాయక్, జహీర్ సాలమ్, ఝాన్సీరాణి సభ్య లుగా వ్యవహరించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

బేస్తవారిపేట: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో వీసీబీ ట్రిప్పింగ్ సర్క్యూట్ మరమ్మతులకు గురైంది. దీంతో బేస్తవారిపేట, సోమవారిపే ట, చింతలపాలెం, నేకునాంబాద్, ఒందుట్ల, చెట్టిచర్ల గ్రామాలకు శనివారం విద్యుత్ సర ఫరా నిలిచిపోయింది. మధ్యాహ్నం ఒంటి గం ట నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ లేకపోవడంతో రైతులు, ఇతర విని యోగదారులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు.

డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం

మార్కాపురం టౌన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్కా పురం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉషారాణిని శనివారం తన కార్యాలయంలో పట్టణ మెడికల్ అసోసి యేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి బాలు, కోశాధికారి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పబ్లిక్ టాయిలెట్లు ప్రారంభం

కంభం: నిత్యం రద్దీగా ఉండే కందులాపురం కూడలిలో పబ్లిక్ టాయిలెట్స్ ప్రజలకు ఎంత గానో ఉపయోగపడతాయని కందులాపురం సర్పంచ్ బత్తుల తిరుపాలమ్మ(రజని) పేర్కొన్నారు. స్థానిక కందులాపురం కూడలిలో సచివాలయం పక్కన పంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్‌ను శనివారం సర్పంచ్ ప్రారంభించారు. ప్రభుత్వ కార్యాల యాలు, కళాశాలలు, రైల్వేస్టేషన్ సమీపంగా ఉం డటంతో ప్రజలు ఇబ్బంది పడకుండా పబ్లిక్ టాయిలెట్లను నిర్మించామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సునీత, పంచాయతీ వార్డు మెంబర్లు, మాజీ సైనికులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



వాహనం ఢీకొనడంతో విరిగిన విద్యుత్ స్తంభం

పొదిలి: పట్టణంలోని ప్రధాన రహదారి, నిత్యం ట్రాఫిక్ ఉండే మహాలక్ష్మమ్మ గుడి వద్ద ఉన్న విద్యుత్ స్తంభం ఒరిగిపోయింది. ఇనుప విద్యుత్ స్తంభాన్ని తరచూ వాహనాలు ఢీకొట్టడంతో క్రమంగా దెబ్బతింటూ వచ్చింది. ఒక పర్యాయం స్తంభాన్ని ఢీకొట్టిన వాహనం నుంచి విద్యుత్ సిబ్బంది రూ.7 వేలు వసూలు చేశారని స్థానికులు చెబుతున్నారు. అయితే శనివారంకూడా మరో వాహనం విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో మరింత ప్రమాదకరంగా మారింది. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు, వ్యాపారులు కోరుతున్నారు.

టెన్త్‌లో నూరు శాతం ఫలితాలు సాధించాలి



మాట్లాడుతున్న డీఈవో కిరణ్‌కుమార్

- డీఈవో కిరణ్‌కుమార్

యర్రగొండపాలెం: జిల్లాలో ఉన్న ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృ షి చేయాలని డీఈవో ఎ.కిరణ్‌కుమార్ ఆదేశించారు. శనివారం మండలంలోని వీరభద్రాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు చేసిన సూచనలు పాటించి టైంటేబుల్ ఏర్పాటు చేసుకొని చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని, దీంతో తాము చదివే పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు మం చి పేరు వస్తుందన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మార్కాపురం డిప్యూటీ డీఈవో శామ్యూల్ జాన్, ఎం ఈవోలు పి.ఆంజనేయులు, మల్లూ నాయక్, మస్తాన్ నాయక్, హెచ్‌ఎంలు మంత్రూ నాయక్, రాజశేఖ రరెడ్డి, హేమ్లా నాయక్, బాలూ నాయక్, ఏపీజీపీ మేనేజర్ రంజం నాయక్, ఉపాధ్యాయులు నాగేశ్వ రరావు నాయక్, శ్రీదేవి, లక్ష్మీదేవి, కృష్ణమూర్తి నాయక్, దేవప్రసాద్, పోతురాజు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



పిచ్చయ్యయాదవ్‌ను సన్మానిస్తున్న ఫారెస్ట్ డీడీ నిషాకుమారి

గిద్దలూరు రూరల్: మండలంలోని పాదలకుంట పల్లె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు, ఇటీవల రాష్ట్ర ఉత్తమ అవా ర్డుకు ఎంపికై న మొర్రిపిచ్చయ్యయాదవ్‌ను గిద్ద లూరు అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ నిషాకుమారి సన్మానించారు. మహిళా దినోత్సవం సందర్భంగా గిద్దలూరులోని గ్రంథాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయుడి పాత్రకు ఎంతో విశిష్ట గౌరవం ఉం దన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఉపా ధ్యాయుడిని సన్మానించడం చాలా ఆనందంగా ఉం దన్నారు. ఈ సందర్భంగా ఆమెను గ్రంథపాల కులు, ఉపాధ్యాయులు కలిసి సన్మానించారు. కార్య క్రమంలో గ్రంథపాలకురాలు ప్రసన్నకుమారి, రిటైర్డ్ డీఈఓ కాశీశ్వరరావు, ప్రధానోపాధ్యాయు రాలు మంజురేఖ, తదితరులు పాల్గొన్నారు.